క్లుప్తంగా

పంటలకు పాతచీరలే రక్షణ



మహాముత్తారం: రైతులు పంటలు కాపాడుకునేందుకు వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. అందులో భాగంగా మండలంలోని కిష్టాపూర్ గ్రామంలోని ఓ రైతు మిర్చి పంటను అడవి జంతువుల నుంచి కాపాడుకునేందకు చేను చుట్టూ పాతచీరలు రక్షణగా ఏర్పాటు చేశారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి



చిట్యాల: విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మండల విద్యా శాఖ అధికారి కొడెపాక రఘుపతి కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చల్లగరిగ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడు తూ.. పదవ తరగతి విద్యార్థులకు ఒక గంట పాటు ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి పాఠశాల, తల్లిదండ్రులకు మ ంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని పెద్దవాగు శివారులోని బంగ్లాపల్లె క్రాస్ పెద్దవాగు బ్రిడ్జిపై గురువారం ఎస్సై శ్రీధర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పేపర్లను ఎస్సై క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదలు జరుగుతున్నాయన్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆర్థిక సాయం



ఏటూరునాగారం: మండలంలోని రొయ్యూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జాడి లక్ష్మణస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు గురువారం పరామర్శించి రూ.23వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేష్‌గౌడ్, కావేరి చిన్ని కృష్ణ, కుమ్మరి చంద్రబాబు, ముంజ రాజేందర్, పాదెం కృష్ణప్రసాద్, జాడి బోజారావు, కావేరి అర్జున్, గొర్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



భూపాలపల్లి రూరల్: నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అప్పాల శ్రీనివాస్ భార్య రజిత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ పాణి ఆధ్వర్యంలో యూత్ నాయకులు గురువారం పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు నగునూరి రజినీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు ఉడుత మహేందర్, ఉప్పగల్ల కిషోర్ రెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బెంబడి సురేష్, మండల అధ్యక్షుడు రంజిత్, జిల్లా నాయకులు ప్రవీణ్, బౌత్ విజయ్, బామాండ్ల పెల్లి అశోక్, కసాని రాజు తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

వెంకటాపురం(కె): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బర్లగూడెం సర్పంచ్ కోర్స నర్సింహమూర్తి అన్నారు. గురువారం మండలంలోని బర్లగూడెం గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తొమ్మిదిగ్రామాల నుంచి 20 జట్లు వచ్చాయన్నారు. పీఈటీలుగా చింత జగన్, బొచ్చు నర్సింహమూర్తి, గొంది హన్మంత్ వ్యవహరించారు. ప్రథమ బహుమతిని మహితాపురం క్రీడాకారులు గెలుపొందగా ఆదివాసీ సంఘ నాయకుడు వాసం నాగరాజు, కానిస్టేబుల్ చింత సర్వేశ్వర్ రూ.3వేల నగదు, బహుమతులు అందజేశారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి



వెంకటాపురం(కె): ధర్నా చేస్తున్న ఆటో డ్రైవర్లు



కన్నాయిగూడెం: నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

వెంకటాపురం(కె): ఆటోలను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న తమను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో డైవర్లు కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని రద్దు చేయాలని కోరుతూ గురువారం మండలకేంద్రంలోని శివాలయం సెంటర్ నుంచి ర్యాలీగా వచ్చి అంబేడ్కర్ సెంటర్‌లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం నాయకులు రాజన్న మాట్లాడుతూ.. ఉచిత బస్సు సౌకర్యాన్ని రద్దు చేసి తమ కుటంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అనిల్, రాజు, సమ్మయ్య, నర్సింహారావు తదితరులు ఉన్నారు.

కన్నాయిగూడెం: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల బతుకులు అంధకారంగా మారయని ఆటో కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జాడి దుర్గారావు అన్నారు. గురువారం మండలంలోని ఆటో కార్మికుల మండల అధ్యక్షుడు జాడి దుర్గరావు ఆధ్వర్యంలో మండలంలోని బుట్టాయిగూడెం తాటి చెట్ల వద్ద ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ.. ఉచిత బస్సు ప్రయాణంతో తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. తమకు కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా పథకం పెట్టి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగం బాబు, గణపతి, ఎల్లయ్య, సమ్మయ్య, నర్సింహారావు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం మహిళల నిరసన



ధర్నా చేస్తున్న మహిళలు

రేగొండ: మండలంలోని నారాయణపురం గ్రామంలో తాగునీటి కోసం మహిళలు నిరసన తెలిపారు. పరకాల–భూపాలపల్లి జాతీయ రోడ్డును దిగ్బంధించారు. గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో ఆందోళన నిర్వహించారు. రెండు నెలల నుంచి తాగునీరు కుళాయిలకు రావడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారిలో వాహనాల రాకపోకలు సుమారు అర్థగంట సేపు స్తంభించాయి. బస్సులు, లారీలు, ఇతర వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. తాగు నీటి సమస్యతో తాము అనేక పాట్లు పడుతున్నామని, నీరు లేకపోతే ఎలాగని వాపోయారు. తాగేందుకు, నిత్యావసరాలకు నీరు లేక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్య తీర్చే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ విషయంపై ఇన్‌చార్జ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనిల్‌ను వివరణ అడగగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మోటారు మరమ్మతు పనుల గురించి ఎన్ని సార్లు చెప్పిన చేయడం లేదన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో తాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తామని తెలిపారు.



చేతిపంపు ద్వారా నీరు తీసుకెళ్తున్న ప్రజలు

మండల కమిటీ ఎన్నిక



కమిటీ సభ్యులతో నాయకులు

భూపాలపల్లి రూరల్: సేవాలాల్ సేనా భూపాలపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు భూక్యా సురేష్ నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీలను ప్రకటించారు. మండల కమిటీ రూరల్ అధ్యక్షుడిగా భూక్యా రూప్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా పాద్య భాస్కర్ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా బానోత్ సరేష్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలిగా భూక్యా సారక్కలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు శారద, జిల్లా సలహాదారుడు మదుకర్ నాయక్, ఉపాధ్యక్షుడు రాంసింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి వాలు నాయక్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల పరిశీలన



ప్యానల్ టీం సభ్యుల బృందంతో ఉపాధ్యాయులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను ప్యానల్ టీం సభ్యుల బృందం గురువారం పరిశీలించింది. ఐటీడీఏ పీఓ అంకిత్ ఆదేశాలతో ప్యానల్ టీం సభ్యుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పది మంది సభ్యుల బృందం పాఠశాలలోని వసతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని రకాల వసతులు అదంతున్నాయా లేదా అనేదానిపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రిజిష్టర్లను పరిశీలించారు. హెచ్‌ఎం సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'నానీల సుగంధం' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వరరావు, తదితరులు

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ రచించిన 'నానీల సుగంధం' అనే పుస్తకాన్ని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ అధ్యక్షులు ఆచార్య ఎన్. గోపి, డాక్టర్ ఎస్.రఘు, తెలంగాణ మహిళ విశ్వ విద్యాలయం ఆధ్యాపకురాలు ఎం. దేవేంద్ర చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నానీలు రాయడంలో ఆదినారాయణ తన శక్తి సామర్థ్యాన్ని ఉపయోగించి చాలా చక్కగా రాశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆధ్యాపకులు డాక్టర్ ఎస్.చంద్రయ్య, సాహితీ జిగీష, పి.లలిత వాణి, ప్రొఫెసర్ ఆచార్య పిల్లలమర్రి రాములు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీస్ పునఃప్రారంభం

ములుగు రూరల్: జిల్లా కేంద్రం నుంచి పొట్లాపూర్‌కు ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించారు. ఈ మేరకు గురువారం ఆర్టీసీ సేవలను ప్రారంభించారు. కొంత కాలం క్రితం రోడ్డు సరిగా లేక, ఆర్టీసీకి ఈ రూట్‌లో నష్టం రావడంతో సర్వీస్‌ను నిలిపి వేశారు. మంత్రి సీతక్క ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను కోరడంతో ములుగు నుంచి జగ్గన్నపేట మీదుగా పొట్లాపూర్‌కు బస్సును నడిపించేందుకు ఆర్టీసీ అధికారులు రోడ్డు సర్వే నిర్వహించి బస్సును మూడు ట్రిప్పులు నడుపుతున్నారు. దీంతో ఆయా గ్రామాల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'తహసీల్దార్‌ను విధులనుంచి తొలగించాలి'

మంగపేట: ఏజెన్సీలోని ఆదివాసీ గిరిజనుల పట్టా భూములను 1/70, ఎల్టీఆర్ చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులకు పట్టాచేసిన తహసీల్దార్ నాగరాజును విధుల నుంచి తొలగించాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని తిమ్మంపేట రెవెన్యూ పరిధిలోని 302/16, 302/1 సర్వే నంబరులోగల మోడెం లక్ష్మయ్య అనే ఆదివాసీ గిరిజనుడికి చెందిన 05 ఎకరాల 31 గుంటల పట్టా భూమి ఉంది. కాగా, పట్టాదారు వారసురాలు పూనెం నిర్మల ఆధీనంలో ఉన్న భూమిలో 2002లో అప్పటి తహసీల్దార్ ఆలూరి నర్సయ్య, వీఆర్వో జంపం శేఖర్ మరి కొందరు దళారులతో కలిసి ఆళ్ల స్వరూపారాణి అనే గిరిజన మహిళ పేరిట నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాన్ని జారీ చేశారని ఆరోపించారు. ఇదే విధంగా మండలంలో వందలాది ప్రభుత్వ భూములకు, చెరువుల శిఖం భూములకు పట్టా చేశారని ఆరోపించారు. కలెక్టర్ స్పందించి ఐటీడీఏ స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్, జిల్లా రెవెన్యూ అధికారితో విచారణ జరిపించాలన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ములుగు రూరల్: విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని బంజరుపల్లిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బంజరుపల్లి గ్రామానికి చెందిన బండిలక్ష్మి–కొమురయ్య దంపతుల ఇల్లు గురువారం ఉదయం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ ఏర్పడడంతో మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న సామాన్లు కాలిపోయాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఇల్లు

కొనసాగుతున్న సమ్మె



నినాదాలు చేస్తున్న పోస్టల్ సిబ్బంది

మహదేవపూర్: తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న సమ్మె గురువారం కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలు పట్టించుకోవడం లేదని మండల కేంద్రంలో గురువారం జీడీఎస్ సిబ్బంది నిరవధిక సమ్మె చేస్తున్నట్టు పోస్టల్ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి కుదుల కిష్టయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజబాపు, వజీర్‌ఖాన్, ముజీబుర్‌రెహ్మాన్, రాజమల్లు, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం కోసం పరిశీలన



పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

వాజేడు: కొత్తగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి గురువారం బొల్లారం పాఠశాలను అధికారులు పరిశీలించారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో నూతనంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా డిప్యూటీ తహసీల్దార్ రాహుల్ చంద్ర వర్మ పరిశీలించారు. పోలింగ్ కేంద్రానికి పాఠశాల భవనం పరిసరాలు అనుకూలంగా ఉన్నది లేనిది చూశారు.

మంత్రి సీతక్కను కలిసిన నాయకులు



ములుగు: మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు



ఎస్ఎస్ తాడ్వాయి: సీతక్కను సన్మానిస్తున్న జగ్గారావు



ములుగు రూరల్: మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అశోక్

ములుగు: బాధ్యతలు స్వీకరించిన మంత్రి సీతక్కను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రసాద్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, కార్యవర్గ కార్యదర్శి కుతుబుద్దీన్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు పొడాల ఓంప్రకాష్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు గుండెబోయిన రమేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, రియాజ్ మీర్జా, ఓజ్జల కుమార్, అశోక్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

కన్నాయిగూడెం: మంత్రి సీతక్కను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.అప్సర్ పాషా ఆధ్వర్యంలో మండలంలోని నాయకులు హైదరాబాద్‌లో కలిశారు. మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు అబ్బు రమేష్, మండల అధ్యక్షుడు తాటి రాజబాబు, శ్రీనువాస్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: మంత్రి సీతక్కను ములుగు మాజీ ఉప సర్పంచ్ ఎల్లావుల అశోక్, ఓజ్జల కుమార్‌లు హైదరాబాద్‌లోని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మంగపేట: మంత్రి సీతక్కను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల నాయకులు గురువారం తన చాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్, మండల నాయకులు జయరాంరెడ్డి, చిట్యాల పురుషోత్తం ఉన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: మంత్రి సీతక్కను మేడారం సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గరావు కుటుంబ సమేతంగా హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. మేడారం జాతర అభివృద్ధి పనులు, భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం నుంచి నిధులు రావడంపై సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏటూరునాగారం: పంచాయతీ గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన సీతక్కను గురువారం హైదరాబాబాద్‌లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న, నాయకులు రఘు, రమేష్, గౌస్, తాజ్, అప్సర్, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠలు బోధించారు. డీఈఓగా దండు అరవింద్, ప్రధానోపాధ్యాయులుగా వేమ విష్ణు, కొదురుపాక వేదశ్రీ, ఉపాధ్యాయులుగా యోగిత, మమత, శ్రీనిధి, హేమచంద్ర, హర్షవర్ధన్, జోసెఫ్, విశ్వాని, పీఈటీగా సౌమ్య, రంజిత్ చారి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకరయ్య, శ్రీనివాస్, ప్రవీణ్, మొండయ్య, మల్లయ్య, సుమత, సత్యవతి, శీరిష, గంపల స్వామి, రఫీ, స్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



చక్కెర పానకాన్ని పారబోస్తున్న అధికారులు

రేగొండ: మండలంలోని రావులపల్లి గ్రామంలోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై మాన్‌సింగ్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రావులపల్లిలో కొందరు వ్యక్తులు గుడుంబా తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 24 లీటర్ల గుడుంబా, 5 కిలోల డ్రై ఈస్ట్‌ను స్వాధీనం చేసుకుని, 600 లీటర్ల చక్కెర పానకం నిల్వలను పారబోసినట్లు పేర్కొన్నారు. గుడుంబా తయారీకి పాల్పడిన పెండ్యాల సుగుణ, పెండ్యాల రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ రఘుపతి, కానిస్టేబుల్ ముజీఫర్, రాజేష్, నరేష్, రాజేందర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

మల్హర్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తాడిచర్ల పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావు అన్నారు. ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని రుద్రారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రామారావు గురువారం ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్లు సంగెం రమేష్, సుంకు రాము, మాచెర్ల సురేష్, రుద్రారం ఉప సర్పంచ్ బుడిగె వెంకటేష్, నాయకులు బడితెల రాజయ్య, పగడాల నారాయణ, ఏఈఓ మనీషా రైతులు పాల్గొన్నారు.

కాంటాలు పెట్టేదెప్పుడో?

- ప్రారంభం కాని కొనుగోళ్లు
- ఇబ్బందులు పడుతున్న రైతులు



శంకరాంపల్లి కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం

కాటారం: మండలంలోని శంకరాంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 40 రోజుల క్రితం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారు. కాగా, 20 రోజుల క్రితం పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు కేంద్రంలో కాంటాలు మాత్రం జరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు నిర్వాహకులు గింజ ధాన్యం కాంటా వేసింది లేదని వారు ఆగ్రహిస్తున్నారు. ఇవాళ, రేపు అంటూ పలు కారణాలు చెబుతూ కాంటా వేయడంలో జాప్యం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. కాంటాలు వేయకపోవడంతో కేంద్రంలో ధాన్యం కుప్పలు కుప్పలుగా పేరుకపోయాయి. కొనుగోలు కేంద్రం స్థలం నిండిపోవడంతో పలువురు రైతులు ధాన్యాన్ని ప్రైవేటు భూముల్లో ఆరబోసుకుంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం కొంత మేర తడిసిపోయినప్పటికీ తిరిగి నానా అవస్థలుపడి ఆరబెట్టుకున్నట్లు రైతులు తెలిపారు. ధాన్యం ఎండకు ఎండిపోవడంతో తూకం తగ్గి నష్టపోతామని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ధాన్యం కాంటాలు వేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఘనంగా మహా పడిపూజ



మెట్ల పూజ చేస్తున్న అయ్యప్ప మాలధారులు

మల్హర్: మండలంలోని తాడిచర్ల శ్రీ వాగ్దేవి విద్యాలయంలో గురుస్వామి మల్క మోహన్‌రావు ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులు గురువారం మహా పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పకు అభిషేకం, మెట్ల పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాగం కుమార్, గురు స్వామి, పాఠశాల ప్రెసిడెంట్ బూడిద సదానందం, గురు స్వాములు వీరమనేని సంపత్‌రావు, మల్క భాస్కర్‌రావు, ఓజెల రాజబాపు, కసగని కుమార్ తదితరులు పాల్గొన్నారు.